**Press Release**

**Dt:02.10.2026**

# Easier Travel for Hyderabad City Commuters

### Deputy Chief Minister Launches Metro–RTC Common Pass

Hyderabad, October 2, 2026 — A new era in public transportation has begun in the city with the launch of the Metro–RTC Common Pass. The initiative was formally inaugurated today by Deputy Chief Minister Sri Mallu Bhatti Vikramarka at Mahatma Jyotirao Phule Praja Bhavan. Speaking at the event, the Deputy Chief Minister emphasized that the common pass will make daily and monthly travel across Metro Rail and TGSRTC buses more accessible and convenient for citizens within the core urban areas. He noted that the government is committed to expanding metro services and ensuring that public transport remains affordable and inclusive for all sections of society. Transport and BC Welfare Minister Sri Ponnam Prabhakar highlighted that the introduction of the common pass is part of the government's broader efforts to ease traffic congestion and bring public transport closer to the people. He announced that the passes will be available at metro stations, with daily passes priced at ₹400 and monthly passes at ₹8,500. To demonstrate the initiative, ministers will travel tomorrow using the newly launched common pass on both Metro Rail and TGSRTC buses.During the ceremony, ministers and legislators purchased the passes and distributed them to select city commuters.

The event was attended by Labour and Employment Minister Sri Gaddam Vivek Venkataswamy, Minority Welfare Minister Sri Mohammad Azharuddin, Government Chief Whip Sri Patnam Mahender Reddy, MLC Sri Addanki Dayakar, Chief Secretary Sri Sanjay Jaju, Special Chief Secretary (TR&B) Sri Vikas Raj, Government Advisor (Urban Transport, Metro) Sri NVS Reddy, Transport Commissioner Sri K. Ilambarithi, Hyderabad Metro Rail MD Sri Sarfaraz Ahmed, Additional MD Sri B. Ajit Reddy, TGSRTC MD Sri Y. Nagi Reddy, and Electronics Delivery Services MD Sri T. Ravikiran, L&T Metro rail CMD Sri K.V.B.Reddy along with other senior officials.

<<>>

**పత్రికాప్రకటన**

**Dt: 02.10.2026**

**హైదరాబాద్ నగర ప్రయాణీకులకు ఇక సులభతర ప్రయాణం**

**మెట్రో రైల్ – ఆర్టీసీ కామన్ పాస్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి**

**ప్రజా రవాణా వ్యవస్థలో కొత్త శకానికి నాంది: రవాణా మంత్రి**

కోర్ అర్బన్ పరిధి లోని మెట్రో రైల్, ఆర్టీసీ బస్ లో ప్రయాణాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తూ రోజు వారీ, నెల వారీ కామన్ పాస్ ని నేడు ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు శ్రీ అద్దంకి దయాకర్ సమక్షంలో ఉమ్మడి పాస్ ని ఆవిష్కరించారు. నగరంలో వివిధ ప్రాంతాలకు ప్రజలు మెట్రో, ఆర్టీసీ లో ఇక సులభతరంగా ప్రయాణం చేయడానికి ఈ కొత్త విధానం ఉపకరిస్తుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రజాప్రభుత్వం అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సేవలు సౌలభ్యంగా అందించాలని అనేక చర్యలు చేపడుతోందని అన్నారు. మెట్రో విస్తరణ కు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు అన్ని మార్గాలను తాము అన్వేషిస్తున్నామని, సౌకర్యవంతమైన ప్రయాణానికి ప్రజా రవాణా ను మరింత చేరువ చేయడంలో భాగంగా మెట్రో–ఆర్టీసీ ఉమ్మడి పాస్ ను ప్రవేశపెట్టామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉమ్మడి పాస్ మెట్రో స్టేషన్లలో అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కామన్ మెట్రో పాస్ తో ఇక్కడున్న మంత్రులు శనివారం నాడు మెట్రో లోను, టీజీఎస్ఆర్టీసీ బస్సులోను ప్రయాణం చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. రోజు వారీ పాస్ ధర రూ.400 కాగా, నెలవారీ పాస్ ధర రూ.8,500 కి ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ఈ పాస్ లు మెట్రో స్టేషన్లలో లభిస్తాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటు వేదిక పై ఉన్న మంత్రులు, ఎమ్మెల్సీలు ఉమ్మడి పాస్ ను కొనుగోలు చేసారు. అలాగే కొంత మంది నగర ప్రయాణీకులకు నెల వారీ, రోజు వారీ పాస్ లను మంత్రులు ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, టీఆర్ ఎండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు( అర్బన్ ట్రాన్స్పోర్ట్, మెట్రో) శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, రవాణా శాఖ కమీషనర్ శ్రీ కె. ఇలంబరిథి, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ శ్రీ బి.అజిత్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ ఎండీ శ్రీ వై. నాగిరెడ్డి, ఎలక్ట్రానిక్స్ డెలివరీ సర్వీసెస్ ఎండీ శ్రీ టి.రవికిరణ్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ సిఎండీ శ్రీ కెవిబి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

<<>>


Monthly Common Pass
1-Day Common Pass
HYDERABAD METRO RAIL


Monthly Common Pass
HYDERABAD METRO RAIL
TELANGANA RISING


GOVERNMENT OF TELANGANA
TELANGANA RISING
CURE-PURE-RARE
HYDERABAD METRO RAIL
ప్రభుత్వం, TGSRTC మరియు HMRL